క్లుప్తంగా

వైభవంగా శివపార్వతుల కల్యాణం



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

కేశంపేట: మండల కేంద్రంలోని అమృత లింగేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన నిరుమామడి మతానికి చెందిన సునంద, బసవేశ్వర్ దంపతులు, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కల్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విశ్వనాథం, నాయకులు చంద్రశేఖర్, సిద్ధేశ్వర్, కోటేశ్వర్, మహేశ్, అన్నపూర్ణ, చందన, పరమేశ్వరి, కీర్తి, శ్రావణి, చిన్నయ్య, మల్లమ్మ, కిషన్‌నగర్‌లోని వేద పాఠశాల అధ్యాపకులు సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూలుపై ఫోకస్

మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్



మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కమిషనర్

మొయినాబాద్: అధికారులంతా ఇంటి పన్ను వసూలుపై దృష్టి పెట్టాలని.. ఈ నెల 31లోపు వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ ఖాజా మొయిజుద్దీన్ సూచించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఇంటి పన్నుల వసూలుపై సమీక్ష సమావేశం న్విహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి పన్ను చెల్లింపుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు కూడా పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ నెల 31లోపు పన్ను చెల్లించకపోతే వచ్చే ఆర్థిక సంవత్సరంలో జరిమానాతో కలిపి ఇంటి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో మేనేజర్ జమీర్ హైమ ద్, అధికారులు వెంకటేష్, సుదర్శన్, వెంకటేశ్వరరెడ్డి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



ప్రత్యేక పూజలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

నందిగామ: మండల కేంద్రమైన నందిగామ శివారులోని పారిశ్రామిక వాడ సమీపంలో పునర్నిర్మిస్తున్న అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ గురుస్వామి గిరిషన్ నాయర్ ఆధ్వర్యంలో పలువురు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు అయ్యప్ప నామస్మరణతో మార్మోగాయి. అనంతరం అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, గురుస్వాములు బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గణేష్, లక్ష్మయ్య, హరిజీవన్, అశోక్‌గౌడ్, కుమార్‌గౌడ్, కృష్ణ, సుదర్శన్, శివకుమార్, మల్లేశ్, సురేందర్, ప్రభాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాదానం ఎంతో గొప్పది



మాట్లాడుతున్న డాక్టర్ పురుషోత్తంరెడ్డి

మొయినాబాద్‌రూరల్: విద్యాదానం అన్ని దానాల్లోకంటే ఎంతో గొప్పదని, భావి తరాలకు మెరుగైన విద్యను అందించడమే తమ లక్ష్యమని చైతన్య డీమ్డ్ టుబీ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని యూనివర్సిటీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ అనుమతులతో విశ్వవిద్యాలయాన్ని వరంగల్ నుంచి హైదరాబాద్‌కు విస్తరించామన్నారు. త్వరలో జరగనున్న స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ ది నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్ సూర్యనారాయణమూర్తి, ఉమ్మడి ఏపీ మాజీ మంత్రి ఏనుగుల పెద్దిరెడ్డి తదితరులు రానున్నట్లు తెలిపారు.



మొయినాబాద్‌రూరల్: కేంద్రం వద్ద హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు



షాద్‌నగర్: పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు



నందిగామ: పరీక్ష సెంటర్ వద్ద బందోబస్తు

సజావుగా ప్రారంభమైన 'పది'

విద్యార్థి దశలో కీలకమైన పదో తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో ఉదయాన్నే హాల్ టికెట్లు చేతబూనిన విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఆయా కేంద్రాల వద్దకు చేరుకొని పరీక్ష గదుల నంబర్లను చెక్ చేశారు. సిబ్బంది తనిఖీ అనంతరం కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించారు. ఆయా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.

- పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు
- మొదటిరోజు విద్యార్థులు, తల్లిదండ్రుల నందడి



చేవెళ్ల: ఆదర్శ పాఠశాల పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

చేవెళ్ల: మండలంలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలు ఉండగా ఇందులో 764 మంది విద్యార్థులకుగానూ 759 మంది హాజరయ్యారు. 5 మంది గైర్హాజరైనట్లు ఎంఈఓ పురన్‌దాస్ తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులను తీసుకువచ్చిన తల్లిదండ్రులతో ఉదయం కోలాహలం నెలకొంది.

నలుగురు దుమ్మా

షాద్‌నగర్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద, పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, శ్రీ సత్యసాయి పాఠశాల, భాష్యం, షాద్‌నగర్ ఇంగ్లిష్ మీడియం, బ్రిలియంట్ గ్రామర్ స్కూల్, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల తదితర వాటితో కలిపి మొత్తం పది పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2374 మంది విద్యార్థులకు గాను 2370 మంది పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు.

కొందుర్గులో..

కొందుర్గు: కొందుర్గు ఏ సెంటర్‌లో 163 మంది విద్యార్థులు, బీ సెంటర్‌లో 162 మందికిగాను ఒకరు గైర్హాజరు హాజరైనట్లు అధికారులు తెలిపారు. చౌదరిగూడలో 259 మంది విద్యార్థులకు గాను 258 మంది హాజరయ్యారు. కేంద్రాల వద్ద ఆయా తహసీల్దార్లు, ఎంపీడీఓలు పర్యవేక్షించారు.

హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటూ..

మొయినాబాద్‌రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 175 మందికి గాను 173 మంది హాజరుకాగా, అజీజ్‌నగర్ జెడ్పీ పాఠశాలలో 260 మందికి గాను 260, కనకమామిడి జెడ్పీలో 190 మందికి 188 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

ప్రశాంతంగా పరీక్షలు

నందిగామ: మండల కేంద్రమైన నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 207 మంది విద్యార్థులకు గాను 204 మంది పరీక్షకు హాజరయ్యారని, ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.

ఇద్దరు రాయలేదు

కేశంపేట: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, వశిష్ఠ విద్యాలయంతో పాటు మండల పరిధిలోని కొత్తపేట గ్రామాల్లో ప్రభుత్వం పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో మూడు కేంద్రాల పరిధిలో 548 మంది విద్యార్థులకు గాను 546 మంది పరీక్షలకు హాజరైనట్లు ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు. కేశంపేట గ్రామంలోని పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ అజాంఅలీ పరిశీలించారు.

కొత్తూరులో..

కొత్తూరు: విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు. మండలంలో మూడు కేంద్రాలు ఉండగా కొత్తూరు జెడ్పీహెచ్ఎస్‌లోని ఏ కేంద్రంలో 220 మంది విద్యార్థులకు గాను మొత్తం, బీ కేంద్రంలో 186కుగాను 184, మాంటిస్సోరి ప్రైవేట్ పాఠశాల కేంద్రంలో 156కు గాను అందరు హాజరయ్యారు.

ఐదుగురు గైర్హాజరు

మొయినాబాద్: మొయినాబాద్‌లో ఏర్పాటు చేసిన ఏడు పరీక్ష కేంద్రాల్లో 1,399 మంది విద్యార్థులకు గాను 1394 మంది పరీక్షకు హాజరయ్యారు. 5 మంది విద్యార్థులు పరీక్ష రాయలేదు. కనకమామిడి, హిమాయత్‌నగర్ జెడ్పీ పాఠశాలల్లోని పరీక్ష కేంద్రాల్లో ఇద్దరు చొప్పున, చిలుకూరు జెడ్పీ పాఠశాల కేంద్రంలో ఒకరు మొదటి రోజు పరీక్షకు గైర్హాజరయ్యారు.

ముగ్గురు రాయలేదు

షాబాద్: మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాల్లో 747 మంది విద్యార్థులకు గాను 744 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను షాబాద్ తహసీల్దార్ ఎండీ అన్వర్, ఎంపీడీఓ అపర్ణ, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్‌లు పరిశీలించారు.

9 మంది గైర్హాజరు

శంకర్‌పల్లి: పట్టణంలో మొత్తం 5 పరీక్ష కేంద్రాల్లో 1000 మంది విద్యార్థులకు గాను 9మంది గైర్హాజరు అయ్యారు. ఎంపీడీఓ వెంకయ్య, మండల వ్యవసాయాధికారి చైతన్య ఆదర్శ పాఠశాలలో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.



శంకర్‌పల్లి: ఆదర్శ పాఠశాల వద్ద అధికారులు



కొత్తూరు: తల్లిదండ్రులతో వచ్చిన విద్యార్థులు



షాబాద్: హోలీస్పిట్ పాఠశాల సెంటర్ వద్ద..

కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్



ఎంపీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, కూలీలు

షాద్‌నగర్: ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాన్ని సంఘం నాయకులతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం ఇచ్చే రోజు కూలీ రూ.300 నుంచి రూ.800లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి జాబ్‌కార్డులను ఇచ్చి పని కల్పించాలన్నారు. ఉపాధి పథకంలో పని చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తి విఫలం అయ్యిందని ఆరోపించారు. పని ప్రదేశాల్లో మంచినీరు, టెంట్లు, వైద్య సదుపాయం ఏర్పాటు చేయడం లేదన్నారు. కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం పని ప్రదేశానికి విచ్చేసిన ఏపీఓ అరుణకు నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కూలీలు లాలయ్య, పెంటయ్య, అంజయ్య, కృష్ణయ్య, యాదమ్మ, అలివేలు, పవన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఉద్యమాన్ని ఆపలేరు

- సంఘం కొత్తూరు అధ్యక్షుడు రామకృష్ణ
- అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు



కొత్తూరు: స్టేషన్ ఎదుట నాయకులు

కొత్తూరు: మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ఆ సంఘం కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు మాసుల రామకృష్ణ కోరారు. రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ మత్స్యకారులు శుక్రవారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడిలో భాగంగా పోలీసులు రామకృష్ణతో పాటు పలువురిని ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు స్టేషన్ ఎదుట మాట్లాడుతూ.. ముందస్తు అరెస్టులతో మత్స్యకారుల ఉద్యమాన్ని ప్రభుత్వం ఆపలేదన్నారు. ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మత్స్యకార రంగానికి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో జనాభా, ఓట్ల పరంగా అధిక సంఖ్యలో ఉన్న మత్స్యకారులు ప్రభుత్వ తీరుతో ఆర్థికంగా నష్టపోతారని వివరించారు. గత ప్రభుత్వంలో మాదిరిగా మత్స్యకారులకు సకాలంలో చేప పిల్లలను పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం నేతలు రవీందర్, రవి, సురేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటయోధులను సమాజం మరవదు



తోల్‌కట్ట చౌరస్తాలో లింగంగౌడ్ స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి

మొయినాబాద్‌రూరల్: బడుగు, బలహీన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన నాయకులను ప్రజలు ఎప్పటికీ మరచిపోరని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి భీమ్‌భరత్, రైతు కూలీ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పి.నాగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తోల్‌కట్టలో సీపీఐ జిల్లా నాయకుడు భానులింగంగౌడ్ 24వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, సీపీఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్ అధ్యక్షతన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. పేదల కోసం అనునిత్యం పోరాటం చేసిన లింగంగౌడ్‌ను ప్రజలు ఎన్నడూ మరచిపోరని గుర్తు చేశారు. ఆనాడు సీపీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పోరు చేసి తోల్‌కట్ట చౌరస్తాలో పేదలకు ఇళ్ల స్థలాలను ఇప్పించిన ఘనత కమ్యూనిస్టులది అన్నారు. లింగంగౌడ్ ఆశయాలను కొనసాగిస్తామ ని పేర్కొన్నారు. సమాన హక్కులు, అవకాశాల కోసం జిల్లాకు రూ.వందల కోట్ల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ చేవెళ్ల మాజీ కార్యదర్శి, రైతు సంఘం నేత ఎం.సుధాకర్‌గౌడ్, బీకేఎం జిల్లా అధ్యక్షుడు అంజయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మంజుల, నాయకులు ఎండి జలీల్, వెంకటయ్య, యేసురత్నం, భిక్షపతి, రవి, మల్లేశ్, స్వరూప, లింగంగౌడ్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పసందైన మీఠా!

- రంజాన్ మాసంలో ప్రత్యేకంగా స్వీట్లు
- ఆరగిస్తున్న మిఠాయి ప్రియులు



షాహిన్‌నగర్‌లో మిఠాయి విక్రయాలు

పహాడీషరీఫ్: రంజాన్ మాసంలో తీపి వంటకాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ప్రతిరోజు ఇఫ్తార్ సమయంలో ముస్లింలు హలీం ఆరగించిన అనంతరం సంప్రదాయంగా తమకిష్టమైన ఈ తీపి పదార్థాలను తీసుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఘుమఘుమలాడే హలీం లాంటి వంటకాలకు పోటీగా ఈ తీపి పదార్థాల క్రయ విక్రయాలు కొనసాగుతున్నాయి. ఎర్రకుంట, షాహిన్‌నగర్ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన ఈ మిఠాయి విక్రయ కేంద్రాలకు భలే గిరాకీ ఉంటోంది. ఈ నోరూరించే తీపి పదార్థాలలో ప్రధానమైన బాదం ఫిర్నీ, ఖుర్బానీ కా మీఠా, ఖద్దూ కా కీర్, ఫ్రూట్ సలాడ్, డబుల్ కా మీఠా, ప్యారమిల్, కర్జూర్ హషీద్‌లకు డిమాండ్ ఉంది. తీపి పదార్థాలను చిన్న చిన్న మట్టి కుండలతో పాటు ప్లాస్టిక్ డబ్బాలలో ఏర్పాటు చేసి ప్రధాన రహదారులపై విక్రయిస్తున్నారు.

బాక్స్ రూ.30 నుంచి రూ.300 వరకు

కేవలం రంజాన్ మాసంలోనే లభ్యమయ్యే ఈ మిఠాయిల ధరలు ప్రతి ఒక్కరికి అందుబాటులోనే ఉన్నాయి. ఒక్కో బాక్స్ ధర రూ. 30ల నుంచి మొదలు కొని రూ.300 ల వరకు పలుకుతుంది. ఇందులో ప్లేట్, ఫ్యామిలీ ప్యాక్ తదితర సైజ్‌లలో ఈ మీఠా బాక్స్‌లను విక్రయిస్తున్నారు. ప్రతి రోజు ఒక్కో మిఠాయి నిర్వాహకుడు 100 నుంచి 200ల వరకు ఈ మిఠాయి బాక్స్‌లను విక్రయిస్తున్నారు.

మట్టి కుండల్లో భలే రుచి

వీటిలో ప్రధానమైన బాదం ఫిర్నీని మట్టి కుండలలో ఉంచుతారు. లిక్విడ్‌గా ఉండే ఈ మిఠాయిని కుండలో వేయడంతో గట్టి పడడంతో పాటు రుచి కూడా మారిపోతుంది. ఈ మిఠాయిని కేవలం మట్టి కుండలోనే తింటేనే రుచిగా ఉంటుందని మిఠాయి ప్రియులు పేర్కొంటున్నారు. మట్టి కుండలలో మంచినీరు, మజ్జిగలు ఎలా ఉంటాయో ఈ బాదం ఫిర్నీ కూడా అంతే రుచిగా ఉంటుంది.

తయారు చేసే విధానం

ఖుర్బానీ కా మీఠాను తయారు చేసేందుకు చక్కెర, రెడ్ కలర్, ఖుబానీ క్రీమ్(డ్రై ఫ్రూట్స్), రస్‌బరీ షర్బత్ అవసరం. దీనిని తయారు చేసేందుకు దాదాపు రెండు గంటలు పడుతుంది. ముందుగా ఖుర్బానీని మంచినీటితో శుభ్రం చేసిన అనంతరం నీళ్లలో ఉడకబెట్టాలి. దీని నుంచి లోపల ఉన్న గింజలను తొలగించాలి. తర్వాత చక్కెర వేసి ఉడకబెట్టాలి. చివరకు రస్‌బరీ షర్బత్, కలర్ వేయాలి. దానిని చల్లబరిచేందుకు పాత్ర చుట్టూ ఐస్‌ను ఉంచాలి.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సత్కారం



రాజభూపాల్‌గౌడ్‌ను సత్కరిస్తున్న నాయకులు

షాద్‌నగర్: బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన పతంగి రాజభూపాల్‌గౌడ్‌ను శుక్రవారం పార్టీ షాద్‌నగర్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంషాబాద్‌లోని ఆయన నివాసానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెబాబయ్య, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరు వెంకటేష్‌గుప్తా, దేపల్లి అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు తరలివెళ్లారు. ఈ మేరకు రాజభూపాల్‌గౌడ్‌కు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

శంకర్‌పల్లి: మండల పరిధిలోని దొంతాన్‌పల్లిలో ఇక్ఫాయ్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో త్రితి-2025 పేరుతో మూడు రోజుల పాటు వార్షిక సాంకేతిక-సాంస్కృతిక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వర్సిటీ వైస్ చాన్సలర్ ఎల్.ఎస్ గణేశ్, రిజిస్ట్రార్ విజయలక్ష్మిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు, ర్యాంప్ వాక్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మూడు రోజుల పాటు ఇవి కొనసాగనున్నాయి. శుక్రవారం ఆడిటోరియంలో పలువురు విద్యార్థులు చేసిన సంప్రదాయ నృత్యాలు కట్టి పడేశాయి.



విద్యార్థుల సంప్రదాయ నృత్య ప్రదర్శన

ఆక్రమణలు తొలగించండి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాం కాలనీలో రోడ్డును ఆక్రమించి కొనసాగిస్తున్న వ్యాపార సముదాయాలపై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం మున్సిపాలిటీ అధ్యక్షుడు నాగార్జున కోరారు. ఈ మేరకు శుక్రవారం బీజేవైఎం నాయకులు జల్‌పల్లి కమిషనర్ వెంకట్రామ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ... ఇరుకుగా ఉన్న శ్రీరాం కాలనీ రహదారులు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి కొందరు వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఈ కారణంగా రోడ్డు కుంచించుకుపోయి ట్రాఫిక్ స్తంభిస్తుందన్నారు. కొందరు ఇళ్ల యజమానులు కూడా రోడ్డుపైకి మెట్లు నిర్మించుకున్నారన్నారు. ఇలాంటి వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, సుమిత్, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు వినియోగించుకోండి

కందుకూరు: గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని ఆకులమైలారం మాజీ సర్పంచ్ గొరిగె కలమ్మ కోరారు. శుక్రవారం గ్రామంలో హైదరాబాద్ మలక్‌పేట యశోద ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు. కాగా శిబిరంలో వైద్యులు శ్వేత, సుష్మకుమారి, అశోక్, రాజు, మధుర తదితరులు పాల్గొని 185 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచులు గొరిగె రాజు, రాంరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

